ప్రతి తల్లీ చూడదగిన చిత్రం!
ప్రతి ఇల్లాలూ చూడవలసిన చిత్రం!



ఆర్.కె ★ ఎన్.ఎ.టి, సమర్పించు

1970

తల్లా? పెళ్ళామా?

కథ-చిత్రానువాదం-దర్శకత్వం:
N.T.రామారావు

నిర్మాత:
త్రివిక్రమరావు

కథ, చిత్రానువాదం, దర్శకత్వం

N. T. రామారావు

సంభాషణలు	సముద్రాల రాఘవాచార్య
పాటలు	డా. సి. నారాయణ రెడ్డి, కొసరాజు
సంగీతం	టి. వి. రాజు
నృత్యం	వెంపటి సత్యం
శబ్ద గ్రహణం	వి. శివరాం
కళ	ఎస్. కృష్ణారావు
కూర్పు	జి. డి. జోషి
వేషధారణ	పీతాంబరం, భద్రయ్య, భక్తవత్సలం
అలంకరణ	రామమూర్తి
పోరాటములు	సాంబశివరావు, స్వామినాధన్
పబ్లిసిటీ	విజయ
సహకార దర్శకుడు	రమేష్
ఛాయాగ్రహణం	జె. సత్యనారాయణ
స్టూడియో	వాహిని

—నిర్మాత—

త్రివిక్రమరావు

—: విడుదల :—

ఆంధ్ర, సీడెడ్ : విజయా పిక్చర్సు

నైజాం : శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్సు

తల్లా? పెళ్ళామా?

—: కథా సంగ్రహం :—

పురుషుని జీవితం తల్లి ఒడిలో పూచి, పెళ్ళాం కొంగు చూపుల సవ్వడిలో పిండె వేస్తుంది. తల్లి తన నెత్తురు పంచిచ్చి బిడ్డను పెంచుతుంది. పెళ్ళాం తనువూ, మనసూ తన సర్వస్వం సమర్పిస్తుంది. తల్లి బిడ్డను వెనకేసుకుని పోరాడుతుంది. సహభాగినియైన భార్య బ్రతుకు పోరాటంలో బాసటగా నిలబడుతుంది. సర్వశక్తిరూపిణియైన స్త్రీమూర్తి తల్లిగా త్యాగ మూర్తి, యిల్లాలుగా ప్రేమమూర్తి, తల్లిగా క్షమాస్వరూపిణి, భార్యగా సహధర్మచారిణి. ఒక పురుషుని జీవితంలో ఎవరి ప్రాధాన్యమెంత?

రమణమ్మకు యిద్దరు కొడుకులు. పెద్దవాడు ప్రభాకర్; పెళ్ళికాగానే సుఖమయ జీవితం గడుపుదామన్న పేరాశతో పెళ్లాన్ని తీసుకుని మదరాసు వెళ్ళిపోయాడు. తండ్రి పోయినా కార్యాలకక్కడ తిరిగిరాలేదు—రెండోవాడు సుధాకర్. స్కూల్ ఫైనల్ ప్యాసై, పోయిన తండ్రి కోరిక తీర్చేటందుకు, పట్టభద్రుడు కావాలని రిక్షా లాగి డబ్బు కూడ బెట్టుకున్నాడు. తల్లి పొరుగింట వూడిగం చేసి సంసారం గడిపింది.

సుధాకర్ విద్యా వినయ సంపత్తిని గుర్తించి, హైదరాబాదు ఆదర్శ విద్యార్థి వసతి గృహంవారువుచితవిద్యాసౌకర్యాలుఏర్పాటుచేశారు. విద్యార్థులలో ప్రాంతీయ వైషమ్యాలు రెచ్చగొట్టి, ఆ అవకాశాన్ని తమ స్వార్థానికి వినియోగించుకోవాలనుకున్న నాయకుడు నంబితోంబ ఆట కట్టించాడు సుధాకర్. తమ ఆటలు సాగలేదన్న ఈర్ష్యతో ప్రాంతీయ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు సుధాకర్‌ని తుదముట్టించాలని ప్రయత్నించి విఫలులై తోవలేక తప్పుకున్నారు.



నంబితోంబ కూతురు పద్మను తొలిచూపులోనే సుధాకర్ఆకర్షించాడు. పరిచయంపెరిగి ప్రేమగా పరిణమించింది. సుధాకర్ తాను పేదవాడిననీ, తన యథార్థస్థితి గతులన్నీ చెప్పినా పద్మ తన రావుబహద్దూరు తండ్రికి ఎదురుతిరిగి, కారులూ బంగళాలు అన్నీ వదలి పెట్టి సుధాకర్‌ని పెళ్ళాడడానికే నిర్ణయించుకుంది. ఆదర్శ విద్యార్థి వసతి గృహంలో వారి వివాహం జరిగింది.

పద్మ కాపురానికి వచ్చిన కొత్తలో అమ్మలక్కలు చాటుకబుర్లుచెవినేసిపోయారు. ప్రేమ వివాహపు మాధుర్యంలో పద్మకు ఆదిలో యివేమీ అడ్డురాలేదు. రోజులు గడిచినకొద్దీ చాలీచాలని పేదరికపు బ్రతుకులో గతుకులు అడుగడుగునా ఆమెను బాధ పెడుతున్నాయి. పైగా ఆమె గర్భవతి. అత్తగారి



ఆదరణ, భర్త అనురాగం కూడ ఆమె అపార్థం చేసుకోన సాగింది. సాటి అమ్మలక్కల మాటలే నిజమనిపించినై. త్యాగమూర్తియైన తల్లి, కోడలి సుఖంకోసం బలవంతంగా కొడుకును మామగారింటికి పొమ్మని పంపించింది. అదే సమయానికి కూతురును చూడవచ్చిన నంబితొండ కూతుర్ని, అల్లుణ్ణితనింటికి తీసుకువెళ్లాడు. పట్టు బలవంతానికి పైకి అన్నా కన్నకొడుకు దూరం కావడం తల్లి భరించలేకపోయింది. బావురుమని కృంగిపోయింది. తల్లీ! పెళ్లాం!! ఎవరి స్థానం ఎక్కడో నిరూపించి పద్మకు పాఠం చెప్పాలనుకున్న సుధాకర్, క్రమక్రమంగా కానరానికత్తయి పద్మమీద కాఠిన్యం నటిస్తున్నాడు. అందరు తండ్రులూ కూతురికి భర్తను తెస్తే, తన కూతురు తనకు మొగుణ్ణితెచ్చిందని బాధపడ్డాడునంబితొండ. సుధాకర్ యింట్లో నౌకర్లను పంపించాడు. పద్మచేతనే వంట వగైరా చాకిరీ అన్నీచేయిస్తున్నాడు. పద్మ ఓరిమితో సహిస్తోంది.

పట్నం చేరిన ప్రభాకర్ పెళ్లామే స్వర్గమని ఉన్న నాలుగు రోజులు ఆనందంగా గడపాలనే ఉత్సాహంతో, కృత్రిమపు విలువలతో, అప్పులతో జీవితాన్ని సాగిస్తున్నాడు. తన ఉద్యోగం ఆసరాగా లోకాన్ని మోసంచేసి జీవిస్తున్నాడు. తన కుమారుడు, కృష్ణ; పెరిగి పెద్దవాడైతే భారత దేశానికి ప్రెసిడెంట్, కనీసం ముఖ్యమంత్రైనా అవుతాడని కలలు కంటున్నాడు.

కృష్ణ అంతవాడే. స్కూల్లో అన్నిట్లోనూ ప్రథముడే. అప్పులవాళ్ళకు భయపడి, ఆఫీసుకు ఎగనామంబెట్టే తండ్రికే బుద్ధిచెప్పేటంతటివాడైనాడు. ఒకనాడు మాట మాట మధ్య తనకు నాయనమ్మ ఉందని తెలుసుకుని, ఎవరికీ చెప్పకుండా అర్థరాత్రివేళ రోడ్డు పుచ్చుకుని బయలుదేరాడు. దారిలో అనేకమందిని సరిజేసి నాన్నమ్మ యింటికి చేరాడు.

అప్పటికే రవణమ్మ క్షయతో చాలా నీరసించిపోయింది. మనవణ్ణిచూసి మురిసిపోయింది. కొడుకులిద్దరికి చివరి చూపులకు రమ్మని జాబు వ్రాయించింది.

ప్రభాకర్ ఉద్యోగం పోయింది. అప్పులవాళ్ళు యిల్లు జప్తుచేశారు. పద్మ తల్లి అయింది. సుధాకర్ ఆమెను బిడ్డవద్దకు రానివ్వలేదు. చూడనివ్వలేదు. చివరకు రగడే జరిగింది. రావుబహద్దూరు విసిగి కూతురుచేత విడాకులకని కోర్టులో కేసు వేయించాడు.

సుధాకర్ కోర్టులో పద్మకెలా బుద్ధి చెప్పాడు?

రమణమ్మ ఏమైంది ?

కొడుకులు తల్లిని కడసారి చూడగలిగారా ?

తల్లి స్థానమేది ? పెళ్ళాం స్థానమేది ?

వెండి తెర మీద చూడండి

పాట 1

రచన: సి. నారాయణరెడ్డి,

పాడినవారు: ఎల్. ఆర్. ఈశ్వరి

ప. కాలం—ఈ కాలం:
హో—బాబూ—కలికాలం
జట్టులా—రాకెట్టులా
పట్టు చిక్కక పరుగెత్తే ఈ కాలం—కలికాలం
పాత పురాణాలు కట్టిపెట్టు—కొత్త విధానం కనిపెట్టు
స్పుట్నిక్‌లో పయనం కట్టు—చంద్రుడి నెత్తిన కాలెట్టు
మూన్‌లోనే హనీమూన్—గాలిలోనే కాపురం

॥కాలం కలికాలం॥

జుట్టు బొట్టు జాకెట్టు—ఈ కాలానికి ఎబ్బెట్టు
క్లబ్బులో ఫుడ్—బీచిలో బెడ్డు—ఆనందానికి తొలిమెట్టు
కప్పివుంచడం అవుటాఫ్ డేట్—విప్పి చూపడం అప్ టు డేట్!

॥కాలం—యీ కాలం—కలికాలం॥

పాట 2

రచన: సి. నారాయణరెడ్డి,

పాడినవారు: శ్రీ ఘంటసాల అండ్ పార్టీ

తెలుగుజాతి మనది—నిండుగ వెలుగు జాతి మనది
తెలంగాణా నాది—రాయలసీమ నాది
సర్కారు నాది—నెల్లూరు నాది
అన్నీ కలిపిన తెలుగునాడు—మనదే—మనదే—మనదేరా ॥తెలుగు॥
ప్రాంతాలు వేరైనా—మన అంతరంగ మొకటేనన్నా
యాసలు వేరుగ వున్నా—మన బాస తెలుగు బాసన్నా
వచ్చిందన్నా వచ్చాడన్నా—వరాల తెలుగు
ఒకటేనన్నా ॥తెలుగు॥



మహాభారతం పుట్టింది—
రాజమహేంద్రవరంలో
భాగవతం వెలిసింది—ఏకశిలా నగరంలో
ఈ రెంటిలోన ఏది కాదన్న—ఇన్నాళ్ళ
సంస్కృతి నిండు సున్న ॥తెలుగు॥
పోచంపాడు ఎవరిది?
నాగార్జున సాగర మెవరిది?
మూడు కోండ్రలూ కలిపి దున్నిన—
ముక్కారు పంటలు బండ్ల కెత్తినా



అన్నపూర్ణమ్మ కన్నబిడ్డలా అయిదుకోట్ల తెలుగువారిది
॥తెలుగు॥

సిపాయి కలహం విజృంభించ–నరసింహాలై గర్జించాము
స్వతంత్ర భారత్‌కీ జై!
గాంధి నెహ్రూల పిలుపు లందుకొని–
సత్యాగ్రహాలు చేశాము
వందే మాతరం – వందే మాతరం
స్వరాజ్యసిద్ధి జరిగిన పిమ్మట
స్వరాష్ట్రమును సాధించాము
జై–విశాలాంధ్ర!
దేశభక్తిలో తెలుగువారికి–దీటే లేదనిపించాము
॥తెలుగు॥

ఇంటిలోన అరమరికలు ఉంటే – ఇల్లెక్కి చాటాలా!
కంటిలో నలక తీయాలంటే–కనుగ్రుడ్డు పెరికివేయాలా
పాలపొంగు మన తెలుగు గడ్డను పగలగొట్టవద్దు!
నలుగురిలో మన జాతి పేరును–
నవ్వులపాలు చెయ్యొద్దు ॥తెలుగు॥

పాట 3

రచన : సి. నారాయణరెడ్డి,
పాడినవారు : శ్రీ ఘంటసాల అండ్ పి. సుశీల

సుధా : ఓ! బంగారు గూటిలోన చిలుకా
పేద ముంగిట్లో వాలేనని వులుకా

పద్మ : వో—వగలొల్కు మగసిరి గోరింకా
తానై రాచిలుక వచ్చిందని కేరింతా

సుధా : పవళించగ పూల పానుపు లేదు
తలవూనగ పట్టు తలగడయే లేదు
జలకాలాడగ పన్నీరు లేదు
పరిచర్యలు చేయ చెలులైన లేరు ॥ఓ బంగారు॥

పద్మ : **Sweetness of Roses! Brightness of skies**
Spell in the Moonlight thrill of my life!
మెత్తని నీ మది విరిపాన్పు కాదా!
వెచ్చని కైదండ నా అండ లేదా!
కురిసే వెన్నెల పన్నీరు కాదా
కొండంత నీ వుండ కోరికలేలా ॥ఓ వగలొల్కు॥

పాట 4

రచన: సి. నారాయణరెడ్డి

పాడినవారు: శ్రీ ఘంటసాల

తాగితే తప్పేముంది?
తాగితే ఒకనాడు తప్పు.
మరి నేడో! తాగకుంటేనే లేనేలేదు మెప్పు **That's why** ॥తాగితే

గొప్ప గొప్ప వాళ్ళంతా గుప్ చుప్పుగ చేసేది
ఇన్ – సైలెన్స్!
కొండ కిందనే కాదు – కొండమీద జరిగేది!
గోయిందా – గోయింద
షాదీ జరిగినా – శ్రాద్ధం పెట్టినా
పార్టీ పేరుతో ప్రతిచోట జరిగేది
ఎక్కడ? ఇది లేందెక్కడ బ్రదర్ – **Tell me That's why** ॥తాగితే

బల్లక్రింద చెయిజాపితే తప్పుకాదు **Its Habbit**
చీకటి బజారులు నడిపితే తప్పుకాదు! హ! **There is Permit**
దేశాన్నే అమ్ముకుంటే తప్పుకాదు! హ! హ! **Patriot**

దేవుడి మాన్యాలే భోంచేస్తే తప్పుకాదు! హ! **Saint** ॥బల్లక్రింద

Then after all a little Bottle of wine ॥తాగితే

తాగానని ముక్కుమూసుకుంటావు-ఓ మావా!
నే నేదో తప్పు చేసినట్టు-తప్పుకుంటావు-ఇన్‌సల్టు!
ఎన్ని జుట్లు పట్టుందే-ఎన్ని ప్లేట్లు మార్చుందే-**you-you**
॥ఎన్ని జుట్లు॥

ఇంతవాడి వయ్యావు-రావుబహద్దూర్
నీ అంతు తెలుసు మావా! నామీద బలాదూర్॥తాగితే॥

కోరి కోరి నన్ను కట్టుకున్నావు-పెళ్ళామా-పెళ్ళామా!
కొంగున ముడివెయ్యాలనుకున్నావు-పెళ్ళామా-
పెళ్ళామా!

నువ్వేమనుకున్నా-నీ బాబే ఏమన్నా-
మూడు ముళ్ళు వేసిన నీ మొగుణ్ణి-మొనగాణ్ణి
ఇక నీ రిమ్మ తిరుగుదాక-నిన్ను వదల్నె వదల్ను

My dear ॥తాగితే॥



పాట 5 రచన: శ్రీ కొసరాజు

పాడినవారు: పి. సుశీల అండ్ పార్టీ



బ్రహ్మం తాత చెప్పిందీ-నిత్యం జరిగే సత్యమిది
తూచా తప్పక ఇప్పుడు జరిగే-నవీన కాలజ్ఞాన మిది
॥బ్రహ్మం॥

నీ వాణ్ణే నువు మెచ్చుకోవడం-తెలుగుతన మేమికాదు
నీ తెలివి బైటపడబోదు!
నీ వాణ్ణే నువు తిట్టకపోతే-తెలుగువాడివే కాదు
॥బ్రహ్మం॥

వోట్లుకోసమై ఊళ్ళు తిరగడం-దేశం కోసం కాదు!
అది ప్రజా సేవకై కాదు!
ఛాన్సు తగిలితే మంత్రినౌదునను ప్లాను లేకపోలేదు
॥బ్రహ్మం॥

పదవులకోసం-ప్రాకులాడటం-ప్రిస్టేజీకి కాదు
మన ప్రజల బాగుకూ కాదు!
హ! పూలదండ లిక పడవేమొనను చింత లేకపోలేదు ॥బ్రహ్మం॥

పంచాయితి ప్రసిడెంటు కావడం గ్రామం బాగుకు కాదు
ఆ ప్రక్కకు బుద్ధే పోదు
ఉమ్మడి సొమ్ము భోంచేద్దామను ఊహ లేకపోలేదు ॥బ్రహ్మం॥

బ్రతికున్నప్పుడు నెత్తిన నిప్పులు చల్లడమంటే మోజు
అది సహజంరా యీరోజు—
చచ్చిన పిమ్మట శిలా విగ్రహము స్ధాపించడమే రివాజు ॥బ్రహ్మం॥

పేకముక్కలూ చేతబట్టితే-చీదరించుకొని రానాడు
చీ-చీ అన్నా రానాడు!
క్లబ్బుల్లో పేకాటగాళ్ళకే-గౌరవమున్నది యీ నాడు ॥బ్రహ్మం॥

బిడ్డల నెక్కువ కన్న తల్లినే-భాగ్యవతన్నా రానాడు
సౌభాగ్యవతన్నా రానాడు!
బిడ్డలు లేని గొడ్డురాలికే-బహుమతులన్నా రీనాడు ॥బ్రహ్మం॥

ప్రజాక్షేమమే పరమార్ధమ్మని-ప్రభువులు పలికే రానాడు
పరిపాలించా రానాడు
రకరకాల పన్నులు తగిలించి-నీతిని చంపా రీనాడు ॥బ్రహ్మం॥

పాట 6 రచన: సి. నారాయణరెడ్డి,

పాడినవారు: మహమ్మద్ రఫీ అండ్ యస్. జానకి పార్టీ

సాకి: మా ఊపిరి-మొహబ్బత్-మొహబ్బత్!
మధువే మాకు-షరబత్-షరబత్!

మేము నమ్మము-ఖిస్మత్-గిస్మత్ !
అహ ! మేరా ఇష్క సలామత్-సలామత్.
నువ్వు నవ్వుతున్నావు-నేను నవ్వుతున్నాను
ఖుషి లేని మనిషిని చూసి-కసిగా నవ్వుకుందాము ॥నువ్వు॥

డాన్సరు : నీ వయసే పొంగి-నా వలపుప్పొంగి
వరదలై వస్తే—

సుధా : వస్తే ?

డాన్సరు ; హాయ్-వరదలై వస్తే-ముద్దుల వంతెన వేసుకుందాము
॥నువ్వు॥

సుధా : కదిలే కాలానికి-కౌగిలి సంకెల వేసి !
అధరాలకు

డాన్సరు : ఊ-అధరాలకు ?

సుధా : అధరాలకు నవ మధువుల తడియారకుండా ఉందాము ॥నువ్వు॥

డాన్సరు ; నల్లని నా కురులు-చల్లిన చీకటిలో !

సుధా : వా-చీకటిలో

డాన్సరు : మన రెండు మోముల చందమామల కలుపుకుందాము ॥నువ్వు॥
లవ్వుతో పొంగాలోయి లైఫ్
లైఫ్‌లో పండాలోయి లాఫ్
లాఫ్‌తో ఉండాలోయి మిస్
మిస్సుకే కావాలోయి కిస్సు—(రాగం)

గ్రూపు : కిస్సు-కిస్సు-మిస్సు-మిస్సూ—
మిస్సు-మిస్సు-మిస్సు-మిస్సు

కిస్సు మిస్సు-మిస్సు కిస్సు
కిస్ మిస్-మిస్సు కిస్సు
కిస్ మిస్-కిస్ మిస్
కిస్ మిస్-కిస్ మిస్—



సుధా : బస్-బస్—
జిందగీ హీ-మొహబ్బత్ హై!
మొహబ్బత్ మే-షరారత్ హై!
షరారత్-చేడ్ కర్
చాడ్ కర్-నిచోడుకర్
జీనే మేహి యారో—(రాగం)
జిందగీహీ-మొహబత్ హై
షరాఫత్ హై-షరాఫత్ హై
షరాఫత్ హై

పాట 7 రచన : సి. నారాయణ రెడ్డి,

పాడినవారు : శాంతకుమారి

క్రిష్ణయ్యా-క్రిష్ణయ్యా
మమత లెరిగిన నా తండ్రి
మనసు తెలిసిన వో నాన్నా- ॥మమత॥
నానమ్మా అని వచ్చావా-నాకు
ఆత్మశాంతినే ఇచ్చావా ॥మమత॥
కొడుకులు ఎదలో పొడిచారు-
కోడళ్ళూ నను విడిచారు
మోడై మిగిలిన-ఒంటరి బ్రతుకున
తోడున్నానని వచ్చావా
నాటి యశోద పొందిన భాగ్యము
నా కందించగ వచ్చావా— ॥మమత॥
పిలిచిన రాడు ఆ తండ్రి-నే
పిలువక వచ్చావురా చిట్టితండ్రి
చివికిన అవ్వకు-మలిగే దివ్వెకు
చివరి వెలుగు అందివ్వాలని
ఆ పరమాత్ముడే-నీ పసిరూపాన
నా పేద ఇంటికి-ఏతెంచెనా ॥మమత॥
పండిపోయిన-నిండూ మనసున
ఏ కోరికలూ లేవురా-

మనుమని చేతిలో - కనుమూయడమే
ముసలి అవ్వకు మోక్షమురా
ఆ పరమార్థం అందుకున్న-నా
జీవితమే చరితార్థమురా
కృష్ణయ్యా-కృష్ణయ్యా-కృష్ణయ్యా

పాట 8 రచన : సి. నారాయణ రెడ్డి,

పాడినవారు : శ్రీ ఘంటసాల

మనిషి జన్మకూ-జ్ఞానకాంతికి
మాతృదేవత మూల సూత్రము!
మొదట రక్తికి-పిదప ముక్తికి
పథము చూపునదే కళత్రము!
పూజ లందెడి దేవి జనని
ప్రేమలందెడి మూర్తి గృహిణి
నిగమసూక్తుల ఆణిముత్య మిదే
యుగయుగాల అనంతసత్య మిదే.



మీ వినోదానికి
సాంస్కృతిక విజ్ఞాన వికాసానికి
మా తదుపరి సమర్పణలు!

కోడలు దిద్దిన కాపురం

*

చాణక్య శపథం

*

శ్రీరామ పట్టాభిషేకం

కథ, చిత్రానువాదం, దర్శకత్వం

యన్. టి. రామారావు, B. A.

